నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | మే 9, 2024 | www.navatelangana.com

పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈ నెల 13న కొనసాగనున్న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సెక్టోరల్ అధికారులు కృషి చేయాలని నిజామాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ఎన్నికల సెక్టోరల్ అధికారులకు మలి విడత శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. శిక్షణ తరగతులకు ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ విచ్చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సెక్టోరల్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, పరిశీలించాల్సిన విషయాలపై అంశాల వారీగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని హితవు పలికారు. ఇదివరకు కూడా ఇవే బాధ్యతలను నిర్వర్తించాం కదా అనే భావనతో విధులను ఎంతమాత్రం తేలికగా తీసుకోకూడదని, ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జాగ్రత్తలు సూచించారు.

కాంగ్రెస్ అబద్ధపు మాటలు చెప్పి గద్దెనెక్కింది

- ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-బాల్కొండ


కాంగ్రెస్ పార్టీ జుటా కోర్ రేవంత్‌రెడ్డి.. అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఓట్లను దండుకొని గద్దెనెక్కిందని నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రాంలోనీ వన్నెల్‌బి కూడలి వద్ద రోడ్ షో, స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాజీ మంత్రి, బాల్కొండ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి, అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ.. ఎంపీ గెలిచిన తర్వాత ప్రతి రెండు నెలలకోసారి బాల్కొండ నియోజకవర్గానికి వస్తా.. మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో.. అబద్ధపు మాటలు చెప్పి బీఆర్ఎస్ పార్టీ కంటే సంక్షేమ పథకాలపై డబల్ ఇస్తానని చెప్పి ప్రజలను మోసం చేసి ఓట్లను దండుకొని గద్దెనెక్కిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని ఆయన ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బాల్కొండ మండల పరిధిలోని ప్రజలు కారు గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

రాజ్యాంగం మార్చే కుట్ర



నిజామాబాద్‌లో..

- రిజర్వేషన్‌లు రద్దు చేస్తరటా
- చూస్తూ ఊరుకుందామా..?
- బీజేపీని బొందపెడదాం
- పసుపు బోర్డు అడిగితే గాడిద గుడ్డు ఇచ్చారు
- కార్నర్‌మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం
- కమ్యూనిస్టులతో కలిసినడుస్తున్నట్టు వెల్లడి



మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

పాల్గొన్న ప్రజలు

నవతెలంగాణ-ఆర్మూర్, నిజామాబాద్‌సిటీ

'దేశంలో ఎన్నో పార్టీలో అధికారంలోకి వచ్చాయి.. పోయాయి. కానీ ఏ నాడూ రాజ్యాంగానికి ప్రమాదం పడలేదు. కానీ ఇప్పుడు పడ్డది. మోడీ మరోసారి వస్తే రిజర్వేషన్‌లు రద్దు చేసేందుకు కుట్ర చేస్తుండు. దీని కోసం రాజ్యాంగాన్ని మార్చే కుట్రకు తెరలేపాడు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రద్దు చేస్తారు. రద్దు చేస్తామంటే మనం ఊరుకుందామా..? కర్రకాల్చి వాత పెడదాం. బీజేపిని బొంద పెడదాం అని' సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా ఆర్మూర్, నిజామాబాద్‌లో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు. '2022లో జనాభా లెక్కించాల్సి ఉన్నా.. ఎందుకు లెక్కించలేదు. బీసీ జనాభా ఎందుకు తీయడం లేదు. ఇష్టారాజ్యాంగా, నచ్చినట్టుగా రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేష న్‌లు రద్దు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు.'

'సోనియ గాంధీ పునర్విభజన చట్టంలో బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఇచ్చింది. వరం గల్‌లో రైల్వే కోచ్, రంగారెడ్డిలో ఐటీఐఆర్, నల్గొండలో ఐటీఐ, మెదక్‌లో ఐఐఎం మం జూరు ఇచ్చింది. కానీ బీజేపీ ఇవేమీ అమలు చేయలేదు. తెలంగాణకు మోడీ ఎం ఇచ్చిం దు అంటే గాడిద గుడ్డు ఇచ్చింది. గుండును అడుగుతున్నా. పసుపు బోర్డు అడిగితే మోడీ ఏం ఇచ్చిండు.. గాడిద గుడ్డు ఇచ్చిండు. నిజా మాబాద్‌కు రింగు రోడ్డు అడిగితే ఏం ఇచ్చిం డు.. గాడిద గుడ్డు ఇచ్చిండు. షుగర్ ఫ్యాక్టరీ తెరి పించాలంటే మోడీ ఏం ఇచ్చిండు గాడిద గుడ్డు ఇ చ్చిండు. గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి కర్రకా ల్చి వాత పెడతాం. బీజేపీని బొంద పెడదాం'

'2014లో బీఆర్ఎస్‌ను గెలిపించిండ్రు బతుకులు బాగుపడలే. 2019లో బీజేపీని గెలిపించిండ్రు జీవితంలో మార్పు రాలే. 2024లో పెద్దలు, నీతినిజాయితీగా 40 ఏండ్లుగా రాజకీయంలో ఉన్న జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలి. నిజామాబాద్‌కు రింగు రోడ్డు వేసే బాధ్యత నాది. రిజర్వేషన్‌లు కాపాడి, బీసీ రిజర్వేషన్‌లు జనాభా ప్రతిపాదికన అమలు చేస్తాం. ప్రజాపాలన అమల్లో ఉంటది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం అందించాం. 1200 ఉన్న సిలిండర్‌ను 500కే ఇస్తున్నాం. 200 యూనిట్లు పేదల ఇండ్లకు ఉచిత కరెంటు అందజేస్తున్నాం. ఇన్ని చేస్తున్న మేము మిమ్మల్ని మనులు, మాణిఖ్యాలు, సారవంతమైన భూములు, అంకాపూర్‌లోని చికెన్ ముక్క అడగడం లేదు. ఏం అడుగుతున్నాం జీవన్‌రెడ్డిని అత్యధిక మేజార్టీతో గెలిపించాలని అడుగుతున్నా. తప్పకుండా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా' అని అన్నారు.

ఆర్మూర్, నిజామాబాద్

రైతుల అండతోనే ఇంతటివాడినయ్యా..

'2022లో పసుపు బోర్డు కోసం ఆర్మూర్‌లో రైతులు ఆందోళనకు నన్ను ఆహ్వానించారు. మధ్యాహ్నం ఒంటి గంటకే రావాల్సి ఉండే. కానీ దారిపొడుగునా మీరు పలికిన ఆహ్వానానికి, చూపించిన ప్రేమతో ధర్నా ప్రాంతానికి వచ్చే వరకు సాయంత్రం 5 అయింది. అయినా రైతులు తన కోసం అలానే వేచి ఉన్నారు. మీ ఆ నాడు చూపించిన ప్రేమతో, మీరిచ్చిన ధైర్యంతో కార్యనిర్వహక అధ్యక్షుడిగా ఉన్న నేను తర్వాత పీసీసీ ప్రెసిడెంట్‌గా, రాష్ట్ర ప్రజల సహకారంతో ముఖ్యమంత్రినయ్యా.

'మీకు శనిలాగా పట్టిన నకిలీ జీవన్‌ను ఓడించారు. కానీ బీజేపీ అభ్యర్థిని గెలిపించారు. దీంతో ఆర్మూర్ వాసులు పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టయింది. ఇక్కడి ఎమ్మెల్యే మోడీ నుంచి ఆర్మూర్‌కు ఏం తెచ్చిండు..? ఇంకా జీపీ కార్యాలయంలో మున్సిపల్ కొనసాగుతోంది. ఎమ్మెల్యేకు వేసి ఓట్లు దండగయ్యాయి. వినయ్‌రెడ్డిని గెలిపించి ఉంటే.. ఈ 150 రోజుల్లో కార్యాలయం నిర్మాణానికి పెద్ద లెక్క కాకపోతుండే. ఆర్మూర్‌ను వెనుకబడేసింన్రు.. అభివృద్ధి చేయనీయలే. ఒకరు కబ్జాలు. మరొకరు వ్యాపారాలు. సమస్యల మీద కొట్లాడేవారు లేరు. రైతు సమస్యలు తెలిసిన వారిగా ఉన్న జీవన్‌రెడ్డిని గెలిపించాలని' కోరారు.

ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ చాలా సమస్యలు మీద వినతిపత్రం అందజేశారు. ఎన్నికల కోడ్ పూర్తికాగానే రూ.16 కోట్లతో ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయం నిర్మాణం చేపడతాం. మున్సిపాలిటీ వీలిన గ్రామాల సమస్యలు పరిష్కరిస్తాం.

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎర్రజెండాలు

ఆర్మూర్, నిజామాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి సభకు సీపీఐ(ఎం) ఎర్రజెండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇండియా కూటమిలో భాగంగా సీపీఐ(ఎం) కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో సీఎం సభకు పార్టీ నాయకులు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రజెండాలను చేతబట్టుకొని మతతత్వ పార్టీలకు బుద్ధిచెబుదామని నినదించారు. ఆర్మూర్లక నాయకులు పల్లపు వెంకటేష్, కుతాడి ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎర్ర దండుతో ఎర్రజెండాతో రెపరెపలాడింది.



ఎర్రజెండాలతో సీపీఐ(ఎం) నాయకులు



డబ్బులు పెట్టు.. ఇసుక కొట్టు

- 100కు పైగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా
- మామూళ్ల ముసుగులో చోద్యం చూస్తున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు
- కలెక్షన్ కింగ్‌లుగా మారిన బినామీ వీఆర్ఏలు

నవతెలంగాణ-బిచ్కుంద

మండలంలోని మంజీరా పరివాహక ప్రాంతాలైన ఖత్గాం, షట్లూర్, హస్గుల్, పుల్కల్, వాజిద్‌నగర్, బిచ్కుంద గ్రామాలకు చెందిన కొందరు ఇసుక మాఫియా దారులు ట్రాక్టర్ల ద్వారా అనుమతులు లేకుండా రాత్రి సమయంలో యధేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నారు. నూతనంగా ఇండ్లు నిర్మించుకునే వారు వారికి ఇసుక అవసరం ఉండడంతో ఇదే అదునుగా భావించిన ఇసుక మాఫియా దారులు రెవెన్యూ, పోలీస్ అధికారులకు ముడుపులు ముట్టజెప్పి తమకు అడ్డు ఎవరు లేరనే ధీమాతో యధేచ్ఛగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తూ తమ జీరో వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఖత్గాం గ్రామానికి చెందిన 25 ట్రాక్టర్లు, షట్లూర్ 15, హస్గుల్ 30, పుల్కల్ 25, బిచ్కుంద గ్రామానికి చెందిన 10 ట్రాక్టర్ల చొప్పున రోజు రాత్రి సమయాల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తు ప్రభుత్వ ఖజానాకు లక్షల్లో గండి కొడుతున్నారు.

అధికారులకు ఒక్క ట్రాక్టర్‌కు వారానికి 5 వేలు ఇవ్వాల్సిందే..

రాత్రి సమయాల్లో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులు రెవెన్యూ, పోలీస్ అధికారులకు వారానికి ఒక్క ట్రాక్టర్‌కు 5వేల చొప్పున ముడుపులు చెల్లిస్తున్నట్టు ట్రాక్టర్ యజమానులు బహిరంగానే చర్చించుకుంటున్నారు. రోజుకు సుమారు 100కు పైగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తూ పిట్లం గ్రామ శివారులో ఇసుక డంపులు వేసి లారీల ద్వారా సంగారెడ్డి, హైదరాబాద్ తరలిస్తున్నారు. కర్ణాటకలో ఇసుకకు డిమాండ్ ఉండడంతో జుక్కల్ మండలం సోపూర్, కంగ్టీ గ్రామాల నుంచి కర్ణాటక రాష్ట్ర సరిహద్దులకు తరలిస్తు అధిక ధరలకు విక్రయిస్తూ జీరో వ్యాపారం కొనసాగిస్తున్నారు.

కలెక్షన్ కింగ్‌లుగా బినామీ విఆర్ఏలు

మండలంలో కొందరు బినామీ వీఆర్ఏలు రెవెన్యూ అధికారుల ఆదేశాలతో రాత్రి సమయంలో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల వివరాలు సేకరించి ట్రాక్టర్ యజమానుల వద్ద డబ్బులను వసూలు చేస్తూండడం ఈ వ్యవహారం అంతా రెవెన్యూ అధికారులకు కనుసన్నల్లో జరుగుతున్నట్టు సమాచారం.

డబ్బులు ఇస్తేనే అనుమతులు లేకుంటే ట్రాక్టర్లపై కేసులు

అధికారులు తనిఖీలు చేపట్టే సమయంలో అధికారులకు ముడుపులు ముట్ట చెప్పిన ట్రాక్టర్లను వదిలివేసి, ముడుపులు ఇవ్వని యజమానుల ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేసి వారిపై ఒత్తిడి తీసుకువచ్చి ముడుపులు తీసుకున నామమాత్రపు పెనాల్టీ విధించి వదిలేస్తున్నారు. రెండు రోజుల క్రితం రాత్రి సమయంలో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న రెవెన్యూ అధికారులు, ట్రాక్టర్ యజమానులు రెవెన్యూ అధికారులకు కలవగానే వదిలేసినట్లు సమాచారం. అధికారులకు డబ్బులు చెల్లిస్తేనే అనధికారిక అనుమతులు ఇస్తున్నారని అధికారులు కలవకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను మాటు వేసి పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. గత రెండు నెలల క్రితం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు అధికారులు చేసిన హడావుడి ప్రస్తుతం మామూళ్లు ముడుతుండడంతో ఇసుక ట్రాక్టర్లను పట్టుకునే నాధుడే కరువయ్యాడు.

ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి..

రోజు 100కుపైగా ఇసుక ట్రాక్టర్లు అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తుండడంతో దానికి లక్షల్లో ప్రభుత్వానికి గండి పడుతుంది. ఇసుక అవసరం ఉన్నవారు ఆర్డిఓ అనుమతితో ఒక్క ట్రాక్టర్ ట్రిప్పుకు 920 రూపాయల చాలాను రూపంలో ప్రభుత్వ ఖజానాకు జమచేసి అధికారుల అనుమతులతో ఇసుక తీసుకు వెళ్లాల్సి ఉంటుంది. దీనికి విరుద్ధంగా రాత్రి సమయాల్లో ఒక్క ట్రాక్టర్ మూడు ట్రిప్పులు చొప్పున ఇసుక రవాణా చేస్తున్నారు. రోజుకు మూడు లక్షల చొప్పున నెలకు కోటి రూపాయల వరకు ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది.

వాల్టా చట్టం ప్రకారం పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లను మైన్స్ అధికారులకు సమాచారం అందించి ట్రాక్టర్లను వారికి అప్పచెప్పాలి. ఆర్డీవోకు సమాచారం అందించి పెనాల్టీలు విధించాలి. ఇసుక ట్రాక్టర్ల విషయం మొదటి దఫగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ దొరుకుతే తహసీల్దార్ కనీసం అయిదు వేలు ఆపైన డబ్బులు జరిమానా విధించి చాలన్ రూపేనా ప్రభుత్వ ఖజానాకు జమచేసి చాలన్ నంబరు, తేదీ, ట్రాక్టర్ యజమాని పేరు, ఆర్‌సి, డ్రైవర్‌పేరు, లైసెన్స్ తదితర వివరాలు రిలీజింగ్ ఆర్డర్లో పొందుపరిచి రిలీజ్ చేయాల్సి ఉండగా, పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లకు ఎలాంటి జరిమానా విధించకుండానే ముడుపులు తీసుకొని రెవెన్యూ అధికారులు ట్రాక్టర్లను వదిలేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా నిఘాతోపాటు చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరులుతున్న ఇసుక రవాణాను అరికట్టి ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఈ విషయంపై బాన్సువాడ ఆర్డీవోకు ఫోన్లో సంప్రదించగా అందుబాటులోకి రాలేరు.





బెక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

బీజేపీ బంధీఖానా నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం

- బుక్‌లెట్ విడుదల చేసిన ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-జుక్కల్

బీజేపీ బందీఖానా నుంచి దేశాన్ని విముక్తి చేద్దామని ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు, సీపీఐ(ఎం) నాయకులు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రూపొందించిన బుక్‌లెట్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇండియా కూటమి బలపర్చిన పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్టు) పుస్తకం ద్వారా ప్రజలను చైతన్యం చేసేందుకు ముందుకు వచ్చినదుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్ గొండ మాట్లాడుతూ.. ఈ పుస్తకం ముఖ్య ఉదేశ్యం బీజేపీ బందీఖానా నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం ఇప్పుడు ఉన్న దేశ పరిస్థితి చలా తీవ్రంగా ఉంది. ఎన్నికల పండగ వాతావరణంలో దేశ ప్రజలు ఉన్నారు. కావున ఓటుతో బీజేపీని ఓడిద్దాం, మతరాజ్యం వద్దు ప్రజాస్వామ్యమే ముద్దు, ప్రజా వ్యతిరేక మోడీ పాలనకు చరమగీతం పాడుదాం, భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ఈ పుస్తకాలులో పదేళ్ల మోడీ పాలనా పూర్తి వివరాలతో లికించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అజయ్ కూమార్, కాంగ్రెస్ నాయకులు, సీపీఐ(ఎం) నాయకులు, తదితరులు పాల్గున్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

సకాలంలో ధాన్యం తరలించండి

- మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డి

అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్ యజమానులు వెన్వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం 29 మంది రా మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లారీలు మిల్లులకు వచ్చిన తక్షణమే రైస్ మిల్ యజమానులు సామర్థ్యం మేరకు అన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. ట్రక్ షీట్ జారీ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ సజావుగా కొనసాగించాలని ఆదేశించారు. రైతుల ధాన్యం తడవకుండా రైస్ మిల్ యజమానులు తమ వంతు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, ఇంచార్జ్ జిల్లా పౌరసంఫరాల మేనేజర్ నిత్యానందం, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లు, రైస్ మిల్లులో యజమానులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
గురువారం | మే 09, 2024 | www.navatelangana.com

విశ్వకర్మ సంఘం కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన్న విశ్వక్మ సంఘం కార్యవర్గం

నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ విశ్వకర్మ సంఘం (2) కార్యవర్గ సభ్యులను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గజ్జల మోహన్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, కోశాధికారిగా గోపాలపురం లక్ష్మణ్ చారి, గోపాల పురం మల్లేశం చారిని ఎన్నుకున్నారు. సలహాదారులుగా మందం భూమేశ్వర్, గణపురం రమేష్, జమిలిగిరి ముత్తన్న, రావూట్ల సతీష్ లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం లో సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఎంపికైన కార్యవర్గ సభ్యులు సంఘం అభివృద్ధి కొరకు కృషి చేయాలని సూచించారు.

ఖాజీ కుటుంబ సభ్యులకు పరామర్శ



ఖాజీ కుటుంబ సభ్యులను పరామర్శించిన్న చైర్మన్

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రానికి చెందిన ఖాజీ హసన్ మోహియోద్దీన్ అన్సారి ఇటీవల మరణించడంతో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి చైర్మన్ ఈరవత్రి అనిల్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, మైనారిటీ మండల అధ్యక్షుడు జావిద్, యూనుస్, అన్వర్, పద్మారావు, సంతోష్ గౌడ్ వడ్ల రాజేశ్వర్, విక్కీ, వినేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్ దారుల నిరీక్షణ



పింఛన్ కోసం పడిగాపులు కాస్తున్న వృద్ధులు

నవతెలంగాణ- మోపాల్

మండలంలోని బోర్గం (పి) పరిధిలో గల పోస్ట్ ఆఫీస్ దగ్గర వృద్ధులు తమ పెన్షన్ డబ్బులు పొందడానికి గంటల తరబడి ఎండను సైతం లెక్కచేయకుండా నిలబడి సొమ్మసిల్లుతున్నారు. కనీసం తాగడానికి నీరు లేదు.. నీడలేదు. ఇప్పటికైనా గ్రామ కమిటీ వారు కానీ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ప్రత్యామ్నాయ మార్గం చూడాలని వారు పేర్కొటున్నారు. ఇది ఒక్కసారి కాదు.. ప్రతి నెల ఇదే పరిస్థితి. చాలామంది 60 సంవత్సరాల వయసు చాలామంది వృద్ధులకు నిలబడడానికి ఓపిక లేకున్నా పెంచెన్ డబ్బులు ఎక్కడ ఇవ్వరో అని భయాందోళనకు గురై అక్కడే వేచి ఉంటున్నారు. పెన్షన్ డబ్బులు కూడా కనీసం నెలకు వారం రోజులు సమయం కూడా ఇవ్వడం లేదు. కేవలం మూడు నాలుగు రోజులు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు. బోర్గం (పీ) లాంటి పెద్ద గ్రామాలలో కనీసం ఒక పది రోజులైనా పింఛన్ ఇచ్చే సదుపాయం కల్పించాలని వేడుకుంటున్నారు

ప్రజా వ్యతిరేక బీజేపీ,ఆరెస్సెస్, ఎన్డీఏలను ఓడించండి

- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్



మాట్లాడుతున్న వనమాలకృష్ణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రజా వ్యతిరేక బీజేపీ, ఆరెస్సెస్, ఎన్డీఏలను ఓడించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిందన్నారు.నల్లధనం వెనక్కి తీసుకొస్తానని, అవినీతిని రూపుమాపుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ వాటి గురించి మాట్లాడకుండా దేవుడు, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం రాజకీయ లబ్ధి పొందడానికి పూనుకున్నారని అన్నారు. బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్సహిస్తూ, ఎలక్టోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూర్చుకున్నదని పేర్కొన్నారు. బీజేపీ, ఆరెస్సెస్ శక్తులు మళ్లీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పాలన సాగి, ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక బీజేపీ ఆరెస్సెస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ జిల్లా నాయకులు వెంకన్న, సాయగౌడ్, మురళి, సాయిబాబా, కిషన్, మోహన్, తదితరులు పాల్గొన్నారు

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

నవతెలంగాణ - మాక్లూర్

మండలంలోని బోర్గం (కే) గ్రామానికి చెందిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఇంచార్జి ఏఎస్ఐ నర్సయ్య బుధవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన తెడ్డు పోషయ్య(70) గత నెల 30న బోర్గం గ్రామం నుంచి మానిక్ బండార్ గ్రామం వైపు వెళుతుండగా చెక్క వద్ద 63వ రహదారిపై రోడ్డు దాటుతున్నాడు. ఈసమయంలో ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వెళుతున్న బైక్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ఢీ కొన్నాడు. వెంటనే క్షేతగాత్రున్ని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు ప్రస్తుతం బోర్గం గ్రామంలో నివశిస్తున్నాడు. మృతుని అన్న కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

హస్తం గూటికి చేరిన బిజెపి, బీఆర్ఎస్ నాయకులు



కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని వడ్డెర కాలనీకి చెందిన వడ్డెర సంఘం పెద్దలు, సభ్యులు స్థానిక కౌన్సిలర్ సంగీతా ఖాందేష్ కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సమక్షములో 150 మంది బీఆర్ఎస్, బీజేపీ నుంచి బుధవారం కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి వారిని కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు తెలుపుతూ పార్టీలో చేరుతున్నారు అని అన్నారు. వడ్డెర కుల పెద్దలు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, మాజీ చైర్మన్ సంజయ్ సింగ్ బబ్లు, మాజీ వైస్ చైర్మన్ లింగా గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు మక్కల సంతోష్, రమేష్, యువజన సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడు జీవన్‌రెడ్డి

- మచ్చలేని మనిషిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం
- సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు



మాట్లాడుతున్న బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజా సేవకుడు ,మచ్చలేని మనిషి జీవన్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐం(ఎం) కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి 45 సంవత్సరాలుగా నిత్యం ప్రజా సేవలో ఉండటంతో పాటు ఎటువంటి మచ్చ లేకుండా ప్రజల మనిషిగా పనిచేస్తూ నిస్వార్థ నాయకుడిగా ఉన్నారని తెలిపారు. మరొకవైపు బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్న ధర్మపురి అరవింద్ జిల్లా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అది పసుపు బోర్డు ఏర్పాటు కానీ, రైతులకు గిట్టుబాటు ధరను కల్పించడంలో కానీ, నిజాం షుగర్ ఫ్యాక్టరీ ని తెరిపించడంలో కానీ విఫలమయ్యారని అన్నారు. ప్రజల్లో నిత్యం మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉపన్యాసాలు ఇస్తూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. దేశంలో గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ దేశంలో ఉన్న ప్రజాధనాన్ని కొద్దిమంది ధనవంతులకు అప్పగిస్తూ ప్రజా సమస్యలను విస్మరించారని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మర్చిపోయారని, ధరలను అదుపు చేయకుండా ప్రజల జీవన ప్రమాణాలను పడిపోతున్నాయని అన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయకుండా రామాలయం నిర్మాణం, హిందూ ముస్లింల మధ్య తగువు తెరమీదకు తెచ్చి రాజకీయ ప్రయోజనాలను పొందటానికి ప్రయత్నిస్తున్నారని, అందువల్ల బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు వై గంగాధర్, సుజాత, జంగం గంగాధర్, నన్నే సాబ్,, కొండ గంగాధర్ మరియు కటారి రాములు, నరసయ్య, అనసూయ, నాయక్ వాడి శ్రీనివాస్, హైమద్, సూరి తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవేణు, నరాల రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

అరవింద్‌కు దళితుల ఓటు అడిగే హక్కు లేదు

- కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి
- మాలల ఆత్మీయ సమ్మేళనం
- న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం



అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, మాల, మాల అనుబంధ కులాల నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దళితులకు రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ హేళన చేస్తూ మాట్లాడిన తీరు, యావత్తు దళిత సమాజాన్ని కలవర పెట్టిందని పార్లమెంట్ చేసిన చట్టాన్ని గౌరవించని బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ కు దళితుల ఓటును అడిగే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. నగరంలోని లహరి ఇంటర్నేషనల్ హోటల్లో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య మాల, మాల అనుబంధ కులాల నాయకులతో మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఆనంపల్లి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హమ్దాన్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశవేణు, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గంట సదానందం హాజరై ప్రసంగించారు. మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. దళితుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ గతంలో భూములు పంపిణీ చేసిందని, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందించి దళితులను అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిందని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించి దళితుల ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిందని పేర్కొన్నారు. దళితులకు రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ హేళన చేస్తూ మాట్లాడిన తీరు యావత్తు దళిత సమాజాన్ని కలవర పెట్టిందని పార్లమెంట్ చేసిన చట్టాన్ని గౌరవించని బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్‌కు దళితుల ఓటును అడిగే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. గత పదేళ్ల బిజెపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భారత రాజ్యాంగం మారుస్తామని, రిజర్వేషన్లు తీసివేస్తామని భారత లౌకిక స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న బిజెపికి ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు అబ్బి ప్రగతి కుమార్, బంగారు సాయిలు, నాంది వినయ్ కుమార్, కిష్టయ్య, మూగ ప్రభాకర్, శెట్టిపల్లి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమ్మేళనం..

ఎంపిగా గెల్పిస్తే నిజామాబాద్ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్, మండవ వెంకటేశ్వరరావు, తహెర్ బిన్ హందాన్, కేశ వేణు మాట్లాడుతూ... నాలుగున్నర దశాబ్దాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రజా నాయకుడు జీవన్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. మేధావులారా... ఆలోచించండి... పార్టీలకు అతీతంగా జీవన్ రెడ్డికి మద్దతు తెలపాలని, ఎంపీగా గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. నిజామాబాద్ పట్టణంలో న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనానికి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి హాజరయ్యారు.

కాంగ్రెస్ పార్టీతోనే తండాలకు మహర్దశ



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మోపాల్

కాంగ్రెస్ పార్టీతోనే తండాలకు మహర్దశ వస్తుందని నిజామాబాద్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి అన్నారు. మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని తండాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుపరచిన సంక్షేమ పథకాలనీ ఉపాధి హామీ కూలీలకు వివరించారు. ఆగస్టు 15వరకు రుణమాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాడని వివరించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మాజీ ప్రధానమంత్రి ఇందిరమ్మ మనవడిని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలంటే ఈ ఎన్నికల్లో జీవన్ రెడ్డి ని ఎంపీగా అఖండ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గిరిజనులను ఎస్టీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించింది దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని, గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టపరిచి ప్రతి వ్యక్తికి కనీస కూలీ 400 వచ్చే విధంగా చూస్తామన్నారు. అమ్రాబాద్ పరిసర ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా రీ డిజైన్ రద్దు చేసి పాత డిజైన్ ప్రకారంగానే 21 ప్యాకేజ్ నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్ రెడ్డి, మండల్ వైస్ ఎంపీపీ అనిత ప్రతాప్ సింగ్,మాజీ జెడ్పిటిసి మోహన్ కేతవత్ ,న్యాల్కల్ మాజీ సర్పంచ్ గంగా ప్రసాద్ ,మండల కిసాన్ కేత్ అధ్యక్షులు ముత్యం రెడ్డి, దాస్ శ్రీను, రవీందర్, వినోద్, రాజేష్, సాయిరాం, శ్రీనివాస్, రాధ కిషన్, వినోద్ కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా హేన్రి డునంట్ జయంతి



వడదెబ్బ నివారణ, జాగ్రత్తలపై కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఘనంగా హేన్రి డునంట్ జయంతి సందర్భంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని నిజామాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిగా జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి పద్మావతి హేన్రి డునంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి పద్మావతి మాట్లాడుతూ జిల్లా రెడ్ క్రాస్ గణనీయమైన సేవలను అందిస్తూ రాష్ట్ర స్థాయిలోనే బంగారు పతకాలు అందుకొని ఆదర్శంగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలోనూ జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలన్నారు. తలసేమియా రక్తమార్పిడి, రెడ్ క్రాస్ సేవలు జిల్లాలో విస్తృతంగా జరుగుతున్నాయని అభినందించారు. రక్త నిధి సేవలు సైతం ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని అన్నారు. మంగళవారం బాల్ భవన్ లో జరిగిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులను అందచేశారు. తదుపరి ఇందూర్ మదర్ హుడ్ ఆసుపత్రి సౌజన్యంతో ప్రచురించబడిన వడ దెబ్బ నివారణ, జాగ్రత్తలపై కరపత్రాలు ఆవిష్కరించారు. జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ బస్సా ఆంజనేయులు మాట్లాడుతూ.. అందరూ సమిష్టిగా రెడ్‌క్రాస్ సంస్థతో కలిసి నడవాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరింత సేవలు పెరగాలన్న నగర ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు మానసవాదులు ముందుకు వచ్చి అండగా నిలవాలన్నారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్ 80 వ సారి అలాగే పురుషోత్తం రెడ్డి 73 వ సారి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని ముఖ్యఅతిథి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాజశేఖర్ జిల్లా రెడ్‌క్రాస్‌కు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, జిల్లా కోశాధికారి కరిపే రవీందర్, కార్యదర్శి జి.అరుణ్ బాబు, డా.నీలి రాంచందర్ నిజామాబాద్ డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం, జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ అబ్బపు రవీందర్, ఎంసి మెంబర్లు బాబా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అశ్వక్ అహ్మద్, పోచయ్య, బొద్దుల రామకృష్ణ, బాల్ భవన్ సూపెరిండెంటెంట్ ప్రభాకర్, విద్యుత్ ఏఈలు ఆర్ సుమిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీల వద్దే ఎన్నికల ప్రచారం



ఉపాధి కూలీలవద్ద ప్రచారం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ -బోధన్

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో, ఎన్నికల ప్రచారానికి సమయం తక్కువగా ఉండడం వలన ఆయా పార్టీల నాయకులు ఇంటింటి ప్రచారం చేపడుతున్నారు. గ్రామాలలో ఒక కాలనీలో ప్రచారం ప్రారంభించి చివరి గల్లి వరకు ప్రచారం చేయడానికి సమయం లేకపోవడం, జనం కూలి పనులకు వెళ్లడంతో నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ జనం ఎక్కడైతే ఉపాధి హామీ కూలి పనులు చేపడుతున్నారో అక్కడికే వెళ్లి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. దాంతో నాయకులు పొలంబాట పట్టవలసి వస్తుంది. కూలీల వద్దకే నాయకులు ప్రచారం చేయడానికి రావడంతో వారి పనులకు అంతరాయం కలుగుతుంది. ఉదయం వేళ జనం ఉపాధి హామీ కూలి పనులకు వెళ్లడం వలన కాలనీలు బోసి పోతున్నాయి. దాంతో ఇక లాభం లేదనుకున్న ఆయా పార్టీల నాయకులు ఏకంగా ఉపాధి హామీ కూలీ పనులు చేపట్టే స్థలం వద్దకే వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం సాలూర మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో వస్తే అమలుచేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు పోటా పోటీగా ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో గ్రామాలు సంచడిగా మారాయి. ఎన్నికల ప్రచార వాహనాలతో గ్రామాలు హోరెత్తిపోతున్నాయి. సాలూరలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నాయకులు అల్లే జనార్ధన్, కేజీ గంగారం, అల్లె రమేష్, సాయిలు, సురేష్ పటేల్, మైదపు నాగరాజ్, రాజా గౌడ్, రావుల లక్ష్మణ్గాండ్ల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వీఎఫ్‌సి సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల (వీఎఫ్‌సి) ద్వారా పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకునేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈ నెల 10 వ తేదీ వరకు గడువును పొడిగించిందని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. వాస్తవానికి బుధవారం (ఈ నెల 8) నాటితో గడువు ముగియగా, ఈసీ మరో రెండు రోజుల పాటు గడువు పొడిగించిందని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో సహాయ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఈ నెల 07 వ తేదీ (మంగళవారం సాయంత్రం) వరకు 5548 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. వీరిలో 4014 మంది నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఓటర్లు కాగా, మిగితా వారు రాష్ట్రంలోని ఇతర 16 పార్లమెంటు సెగ్మెంట్లకు చెందిన ఓటర్లు ఉన్నారని వివరించారు. అదేవిధంగా, నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో 1758 మంది 85 సంవత్సరాలకు పైబడిన సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు ఓట్ ఫ్రమ్ హోమ్ లో భాగంగా ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా దరఖాస్తులు చేసుకుని అర్హులుగా నిర్ధారించబడగా, ప్రత్యేక ఓటింగ్ బృందాలు వారి ఇళ్లకు వెళ్లి గోప్యతను పాటిస్తూ మంగళవారం సాయంత్రం నాటికి 1696 మంది ఓటర్ల ఓటును సేకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

బిజెపి అభ్యర్థిని ఓడించండి

ఏఐటీయూసీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బిజెపి అభ్యర్థిని ఓడించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం ఏఐటీయూసీ రచించిన అవినీతి ఊబిలో కూరుకుపోయిన బిజెపి అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై.ఓమయ్య మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజల ధనాన్ని కొంతమంది స్వార్థ పెట్టుబడిదారుల చేతుల్లో పెట్టిందని అన్నారు. కార్మికులు కష్టపడి సంపాదించి దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ డబ్బులు లక్ష 65 వేల కోట్ల రూపాయలు ఆదానికి సంబంధించిన రెండు కంపెనీలలో షేర్ల రూపంలో జమ చేశారు కానీ ఆ కంపెనీలు గత సంవత్సరం జనవరి నుండి నష్టాలు చూపుతున్నాయని అన్నారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పి హనుమాన్లు ,కండ్లకోయ గంగాధర్, ఆనంద్ పాల్గొన్నారు.

పూడికతీత పనులు పరిశీలన



నవతెలంగాణ-లింగంపేట్
లింగంపేట్ మండలంలోని భవానిపేట గ్రామ సమీపంలో గల పట్నం చెరువులో పూడికతీత పనులను బుధవారం ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. జాతీయ గ్రామీణ ఉపాధి కింద గ్రామ సమీపంలోని పట్నం చెరువులో పూడికతీత పనులు ఉపాధి కింద చేపడుతున్నారు. రోజువారీగా ఎంతమంది కూలీలు పని ప్రదేశాల్లో పనిచేస్తున్నారో క్షేత్రస్థాయిలోకి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెరువులోని మట్టిని పంట పొలాల్లో వేసుకున్నట్లయితే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చెరువులో మట్టి వలన భూసారం పెరుగుతుందని పంట దిగుబడి వస్తుందన్నారు. ఆ రైతులు చెరువులో మట్టిని ట్రాక్టర్ల సాయంతో వేయించుకోవాలని సూచించారు. ఆయన వెంట క్షేత్ర సహాయకులు పవన్ గ్రామస్తులు కూలీలు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రామారెడ్డి
మండలంలోని రెడ్డిపేట మున్నూరు కాపు సంఘాన్ని బుధవారం సంఘ సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నాయిని నర్సింలు, ఉపాధ్యక్షునిగా ఎంబెరీ లింబయ్య, ప్రధాన కార్యదర్శిగా గోపు నర్సింలు, క్యాషియర్ గా శెట్టిపల్లి నారాయణ, సహాయ కార్యదర్శిగా లక్కాకుల నర్సింలు, ముఖ్య సలహాదారుగా ముదాం లింబయ్య, సలహాదారులు ఆకుల నారాయణ, శెట్టిపల్లి చిన్న బాలరాజు, ఏంబరి రాజు, గోపు గంగారాం, నాయక నడిపి లింబయ్య, ముదాం దశరథం, సభ్యులుగా మామిళ్ల రాజ్యం, కొత్త కాపు లింగారెడ్డి, శెట్పల్లి రాజేశం, శెట్టిపల్లి రాములు, సుధాకర్, భీమయ్య, అక్కలపల్లి లింగం, గోపురాజు, ఎస్ లింగం, దూలం స్వామి, ముదాం రాజ్యం, ముదాం నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

- **పోలింగ్‌కు ముందు 48 గంటలు కీలకం**
- **జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి.పాటిల్**



నవతెలంగాణ-కామారెడ్డి
భారత ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, ఎన్నికల ప్రవర్తన నియమావళిననుసరించి పోలింగ్ రోజు ముందు 48 గంటల నిశ్శబ్ద (సైలెన్స్ పీరియడ్) కాలం అత్యంత కీలకమని, అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఎన్నికల సంఘం స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొసీజర్‌లో పేర్కొన్న విధంగా పోలింగ్ కు 72 గంటలు , 48 గంటల ముందు తు.చ తప్పక పాటించవలసిన నిబంధనలను వివరిస్తూ సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఆబ్కారీ, వాణిజ్య పన్నులు, ఆదాయ పన్ను అధికారులు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీములు, వ్యయ నియంత్ర అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నెల 13న సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియనుండగా, అంతకు ముందు 48 గంటల నుంచి ఎన్నిక ముగిసే వరకు ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడం నిషేధమని, ఐదుగురికి మించి ఒకే చోట గుమికూడరాదన్నారు. ప్రచార సమయం ముగిసిన వెంటనే ఇతర నియోజక వర్గాలవారు వెళ్లిపోవాల్సి ఉంటుందన్నారు. కల్యాణ మండపాలు, మ్యారేజ్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, లాడ్జిలు, అతిధి గృహాలలో తదితర ప్రాంతాలలో ఇతర నియోజక వర్గ ప్రాంతాల వారిని గుర్తించి పంపించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను మరింత పటిష్టం చేసి ఇతర నియోజక వర్గ వాహనాలు ప్రవేశించకుండా డబ్బు, మద్యం, కానుకలు వంటివి అక్రమ రవాణా జరగకుండా ముమ్మర తనిఖీ చేయాలని, 50 వేల పైగా నగదు, 10 వేల పైగా వస్తువులు రవాణాను గుర్తించి స్వాధీనపరచుకొని కేసులు నమోదు చేయాలని బృందాలకు సూచించారు. ఓటర్లను డబ్బు, మద్యం, బహుమతులతో ప్రలోభపెట్టడం, ఓటర్లను పోలింగ్ స్టేషన్లకు వాహనాలలో తరలించడం శిక్షార్హ నేరమని అటువంటి సంఘటనలపై తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, పోలిసు అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ నెల 11, 12 తేదీలలో రాత్రి వేళలో ప్రత్యేక నిఘా పెట్టి సి - విజిల్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే పరిష్కరించాలన్నారు. పోలింగ్ స్టేషన్ల సమీప ప్రాంతాలలో ఎటువంటి ప్రచారం చేయరాదని సూచించారు. ఓటు గోప్యత దృష్ట్యా మీడియా ఫోటోలు తీయరాదని కలెక్టర్ కోరారు.

రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

- **జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్**

నవతెలంగాణ-కామారెడ్డి
లోక సభ ఎన్నికలలో జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీలో నిలిచిన అభ్యర్థులు పోలింగ్‌కు రెండు రోజుల ముందు అనగా ఈ నెల 12,13 తేదీలలో రాజకీయ ప్రకటనలకు సంబంధించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో ప్రసారానికి జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తు అనుమతి పొందవలసినదిగా జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం రాజకీయపరమైన ప్రకటనలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందవలసి ఉంటుందని స్పష్టం చేశారు. చివరి క్షణంలో జారీ చేసే రాజకీయ ప్రకటనలు ఓటర్లను తప్పుదారి పట్టించిన సందర్భాలలో బాధిత అభర్ధులు అటువంటి ప్రకటనలపై స్పష్టత ఇచ్చే అవకాశం ఉండదని, అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, ఆవేశపూరితంగా, తప్పుదారి పట్టించే లేదా ద్వేషపూరిత ప్రకటనలతో ఓటర్లు ప్రభావితంకాకుండా ఉండేందుకు రాజ్యాంగంలోని 324 నిబంధన ననుసరించి భారత ఎన్నికల సంఘం ఈ నిర్ణయం చేసిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు, పోలింగ్ రోజుకు ఒక రోజు ముందు ప్రింట్ మీడియా ప్రకటనల (కంటెంట్) ను జిల్లా ఎంసిఎంసి కి రెండు రోజుల ముందు నుంచి సమర్పించి ఆమోదం పొందాలని, ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కామారెడ్డి
హైదరాబాద్ లోని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రభుత్వ మహిళా టెక్నికల్ శిక్షణా సంస్థ నందు 2024-25 విద్యా సంవత్సరానికి మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల నందు ప్రవేశానికి తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా మహిళా శిశు, దివ్యంగుల సంక్షేమాధికారి బావయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులున్నాయని ఆయన తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలికలు లేదా తల్లిని గాని తండ్రిని కోల్పోయిన బాలికలు, తల్లి కానీ తండ్రి కానీ లేదా ఇద్దరు వదిలి వెళ్లిన నిరుపేద బాలికలు, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికలు, వికలాంగులు ఇట్టి కోర్సులలో ప్రవేశానికి అర్హులని అయన తెలిపారు. ప్రతి కోర్సులో 60 సీట్లు కలవని , ఇందులో 70 శాతం సీట్లు పై తెలిపిన బాలికలకు కేటాయించడమే గాక పాలిటెక్నిక్ అర్హత ప్రవేశ పరీక్ష రాయకున్నా కనీసం పదవ తరగతి ఉతీర్ణత పొంది ఉండాలని తెలిపారు. దివ్యంగులకు 3 శాతం సీట్లు కేటాయించినట్టు తెలిపారు. ప్రవేశం పొందగోరు బాలికలు కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలను (అనాథ బాలికలకు అవసరం లేదు) , తల్లిదండ్రులు చనిపోయినట్లయితే మరణ ధ్రువీకరణ, బోనఫైడ్ సర్టిఫికెట్‌లను దరఖాస్తు వెంట జతపరచి ఈ నెల 15 లోగా కామారెడ్డి పట్టణంలోని ప్రియా టాకీస్ రోడ్, వివేకానంద కాలనీ లో గల బాల రక్ష భవన్ (జిల్లా బాలల పరిరక్షణ విభాగం) నందు సమర్పించాలని, వివరాలకు బాల రక్ష భవన్ అధికారులను సంప్రదించాలని బావయ్య పేర్కొన్నారు.

కేసీఆర్ హయాంలోనే సంక్షేమం

- **ఎంపీపీ దశరథ్‌రెడ్డి**


ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి
కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని స్థానిక ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి అన్నారు. మండలంలోని అన్నారం గ్రామ పరిధిలో బుధవారం ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారాన్ని బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో గద్దెనెక్కి, ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయక, కాలయాపన చేస్తుందని అన్నారు. తెలంగాణను సాధించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన బిఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతూ, కారు గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు గడ్డం రవీందర్‌రెడ్డి, నాయకులు కూడెల్లి బాలరాజు, కుమ్మరి మురళి, పోచయ్య, లక్ష్మణ్, శంకర్, రాములు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

10వరకు పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం

- **అధికారులు వినియోగించుకోవాలి: కలెక్టర్ ఎన్నికల అధికారి**

నవతెలంగాణ-కామారెడ్డి
ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకొను టకు వీలుగా భారత ఎన్నికల కమిషన్ ఈనెల 10 వరకు అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్నికల విధులలో ఉన్న ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలిసు అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది బుధవారం నాడు పోస్టల్ బ్యాలొట్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లా లో ఎన్నికల విధులు కేటాయించిన 4,546 మంది ఉద్యో గులు పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫారం -12 సమర్పించగా వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును విని యోగించుకోవడానికి ఈ నెల 3 నుండి 8 వరకు గడువు ఉండగా ఎన్నికల సంఘం మరో రెండు రోజులు అనగా శుక్రవారం వరకు గడువు పొడగించిందని తెలిపారు. కామారెడ్డి ఆర్డీ ఓ, మద్నూర్, ఎల్లారెడ్డి తహశీల్దార్ కార్యా లయాలలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఇంతవరకు ఓటు హక్కు వినియోగించుకొని ఉద్యోగులు వెంటనే పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవలసిం దిగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

- **కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్‌ను గెలిపించాలి**
- **కాంగ్రెస్ నాయకులు గిరిజ షెట్కార్**

నవతెలంగాణ-దోమకొండ
అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ మహిళా నాయకురాలు గిరిజ శెట్కార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. దోమకొండ మండలంలోని సీతారాం పల్లి గ్రామంలో బుధవారం ఉపాధి పని ప్రదేశంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందంటేనే పేదల సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాల వివరాలను


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు గిరిజ షెట్కార్

కూలీలకు వివరించారు,ప్రతిరోజు కూలి ఎంత వస్తుందని ఉపాధి కూలీలను ఆమె ప్రశ్నించారు కాకా 150 నుండి 200 లోపే వస్తున్నాయని కూలీలు వివరించారు, తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే ఒక్కొక్క కూలికి 400 రూపాయలను చెల్లిస్తామని ఆమె వివరించారు లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రామస్వామి గౌడ్, నాయకులు పన్యాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాంపల్లి, సీతారాం మధు, పిన్నం నాగేంద్ర వర్మ తదితరులు ఉన్నారు.

మరమ్మతులు చేయించండి

- **అంగన్‌వాడీని పరిశీలించిన కలెక్టర్**

నవతెలంగాణ-కామారెడ్డి
కామారెడ్డి మండలం గర్గుల్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. అంగన్వాడి భవనం శిథిలావస్థలో ఉండడంతో మరమ్మతులు చేయించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అంగన్వాడి భవనం సమీపంలో మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టాలని కోరారు. మరమ్మతుల పనుల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రం సమీపంలో రెండు వృక్షాలు ఏపుగా పెరిగి విద్యుత్ వైర్లకు గాలీ వీచిన సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వృక్షాల కొమ్మలను తక్షణమే తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ, శిశు, వయో వృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి బావయ్య


అంగన్వాడీని పరిశీలిస్తున్న కలెక్టర్

పంచాయతీ రాజ్ ఏఈ ఆదిత్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, అంగన్వాడీ కార్యకర్త సురేఖ, అధికారులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-జుక్కల్
మండలంలోని పెద ఎడ్గి గ్రామానికి చెందిన యువకుడు గణేష్ సెల్‌ఫోన్ పోగొట్టుకొని ఫిర్యాదు చేయగా.. ప్రత్యేక పోర్టల్ ద్వారా ఫోన్‌ను స్వాధీనం చేసుకొని జుక్కల్ ఎస్సై సత్యనారాయణ బుధవారం పోలీస్ స్టేషన్‌లో తిరిగి అందించారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ పెద్దఎడ్గి గ్రామానికి తెందిన యువకుడు ఫోన్ పోయిందని ఫిర్యాదు చేయడంతో ప్రత్యేక పోర్టల్ ద్వారా ఫోన్‌ను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.




బాధితుడికి ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్సై

జోరుగా కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మద్నూర్
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ అంటూ ప్రజలకు పథకాల గురించి వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి సురేష్ షెట్కార్‌ను ఎంపిగా గెలిపించాలని నాయకులు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముమ్మర ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు వట్నాల రమేష్, ఎంపీటీసీ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ యువ నాయకులు రచ్చ కుశాల్, ఖైదల్ రవి, అవార్ హనుమాన్లు, కర్ల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : మండలంలోని గోపాల్‌పేట్‌లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు బుధవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో గోపాల్పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరపతి శేఖర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇమామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారుక్ సాబ్, కోఆప్షన్ సభ్యుడు షాహిద్‌పాష, నాయకులు సంతోష్, విక్రమ్, గులాం హుసేన్ తదితరులు పాల్గొన్నారు.


నాగిరెడ్డిపేట్: ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ వెంటే మేముంటాం

- **పార్టీలో చేరిన పలువురు ఇతర పార్టీల నాయకులు**
- **కొత్త ఉత్సాహం నింపుతోంది :**
- **జుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మికాంత్‌రావు**

నవతెలంగాణ-జుక్కల్
కాంగ్రెస్ వెంటే తాముంటాం అంటూ పలువురు నాయకులు ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు. జుక్కల్ మండలంలోని కౌలాస్ గ్రామం నుంచి గ్రామ అధ్యక్షులు గంగారెడ్డి, అనిత సింగ్, పాకాల వెంకటేష్ గార్ల ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ గొల్ల హనుమన్లు, ఎంపీటీసీ ఉమాకాంత్, హన్మగౌడ్, బలరాం సార్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. మండలం మహ్మదాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ సాయిలు గారి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేశారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎలక్షన్స్ జరుగుతున్న సందర్భంగా ఈ చేరికలు పార్టీలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని అన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్ దేశాయి, వినోద్, మాజీ సర్పంచ్ లక్షెట్టి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాదీ కూలీల వద్ద ఎమ్మెలే ప్రచారం..


మద్నూర్: కాంగ్రెస్‌లో చేరిన జడ్పిటిసి నామేవార్ అనిత

ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా బుదువారం మహ్మదాబాద్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెలే మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చి దినసరి కూలీ రూ.400 చేస్తుందని చెప్పారు. అందుకోసం మీరందరూ కాంగ్రెస్‌పార్టీకి ఓట్లు వేసి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని కోరారు. మహ్మదాబాద్ గ్రామంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్‌లోకి జడ్పిటిసి నామేవార్ అనిత

మద్నూర్: మండల జెడ్పిటిసి సభ్యురాలు నామేవార్ అనిత బుధవారం కాంగ్రెస్ గూటికి చేరారు. జుక్కల్ ఎమ్మెల్యే తోటా


జుక్కల్: కాంగ్రెస్ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే

లక్ష్మీకాంతరావు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. మండలంలో ఇదివరకే ఎంపీపీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జెడ్పిటిసి అనిత కూడా కాంగ్రెస్‌పార్టీలోకి వెళ్లడంతో.. బిఆర్ఎస్ పార్టీకి చెందిన రెండు ఉన్నత పదవుల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌పార్టీలో చేరడంతో బిఆర్ఎస్ బలం పూర్తిగా తగ్గిపోయినట్లే అని తెలుస్తుంది. మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండేను ఏకాకి చేస్తున్న ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సింగిల్ విండో చైర్మన్, సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయినట్లే కనిపిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి రోజురోజుకు బలం పెరుగుతూ వస్తుంది. కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ భారీ మెజార్టీతో గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కాంగ్రెస్‌లో చేరిన కుల సంఘాలు

భిక్కనూర్: మండలంలోని జంగంపల్లి గ్రామంలో పద్మశాలి, మున్నూరు కాపు, మంగలి సంఘాల నుంచి 50 మంది పెద్ద మనుషులు, మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భీమ్‌రెడ్డి, నాయకులు నరేష్, నర్సింలు, రవీందర్, రామస్వామి, భాస్కర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం


ఆర్థికసాయం అందజేస్తున్న కార్యకర్తలు

నవతెలంగాణ-ఏర్గట్ల

తడపాకల్ గ్రామానికి చెందిన పూసల శేఖర్ కొద్ది రోజుల క్రితం మరణించగా తడపాకల్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ తరఫున బాధిత కుటుంబానికి కార్యకర్తలు 15వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్తిరెడ్డి ప్రకాష్, కోఆప్షన్ సభ్యుడు అష్రాఫ్, మాజీ ఉపసర్పంచ్ లోలం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌పి ఎంపి అభ్యర్థి ప్రచారం



నవతెలంగాణ-నందిపేట్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట్ మండలంలోని సిహెచ్ కొండూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలవద్ద ధర్మ సమాజ్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కండెల సుమన్ విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో డిఎస్‌పి నందిపేట్ మండల నాయకులు శ్రీకాంత్, డిఎస్‌యూ జిల్లా కన్వీనర్ సాగర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం


సన్మానిస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆర్ఎంపీ-పీఎంపీ-సీపీ-వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కట్ట అశోక్ ఇటీవల ఎన్నిక సందర్భంగాపద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మ విద్యాశ్రమం నిర్మలానందస్వామి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు హరికిషన్, లక్ష్మీనర్సయ్య, శ్రావణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం సభ్యులు, యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక


కాంగ్రెస్‌లో చేరిన రెడ్డిసంఘం, యూత్‌సంఘం సభ్యులు

నవతెలంగాణ - భీంగల్ రూరల్

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో భీంగల్ మండలం మెండోరా గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సభ్యులు యూత్ సభ్యులు శేరిలింబారెడ్డి,నితీష్ రెడ్డి, కంఠం అశోక్, భూపతి, వికాస్,ప్రవీణ్,సాగర్, విజయ్ పల్లెరెడ్డి, శ్రీధర్, సాయిరెడ్డి, లింగారెడ్డి మరి కొంతమంది నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ముత్యాల సునీల్ కుమార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ కుంట రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, పల్లె శేఖర్, కొరాడి లింబాద్రి, శ్యామ్‌చ గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో బీజేపీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు , ఇతరుల చేరిక


కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని రంజిత్ నాయక్ తాండకు చేందిన పాల్తీయ మోహన్ మండల బీజేపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడితో పాటు ఇతరులు బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో ఎబిఎస్ఎస్ ఇందల్ వాయి మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేరినవారందరికి ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, గండి తండా మాజీ సర్పంచ్ కుమార్, గోపి, వెంగల్, రాజు, రతన్ సింగ్ మోతిలాల్, సదర్ నాయక్ రాజు, బంజారా అధ్యక్షులు తుకారం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోతిలాల్, నారాయణ, సుధాకర్, వసంతరావు, బొంబాయి మూతియా, బోర్ బండి సుధాకర్, గణేష్, దేవి, కిషన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలిస్తేనే కూలీలకు సమన్యాయం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్


సమావేశంలో మాట్లాడుతన్న మోబిన్‌ఖాన్

నవతెలంగాణ-రెంజల్

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఉపాధి హామీ కూలీలకు సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని వీరన్న గుట్ట గ్రామంలో ఉపాధి పనులు వద్ద ప్రచారం చేశారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు టి జీవన్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలకు ఆరు గ్యారెంటీ పథకాలను అమలుపరిచే విధంగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.సాయిరెడ్డి, ధనుంజయ్, సిహెచ్ రాములు, జావీదుద్దీన్, షౌకత్ హలీ, వినోద్, కార్తిక్ యాదవ్, సిద్ధ సాయిలు, ప్రభాకర్, గంగాధర్, సంజీవ్, జమాల్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై

బిజెపి మాటలు నమ్మలేం

- ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ మద్దతును వ్యతిరేకిస్తున్నాం
- కాంగ్రెస్ పార్టీలోనే మాదిగలకు సమన్యాయం


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-బోధన్

బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ పట్ల మోసపూరితమైన హామీలు ఇవ్వడం, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వల్ల బిజెపి పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు మద్దతు ఇవ్వడం లేదని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంటున్నారు. బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణకు ఎలాంటి చట్టబద్ధత కల్పించలేదని వారు అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో జేపీకి ఎమ్మార్పీఎస్ మద్దతు తెలపడం జరిగిందని, ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అంటున్నారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆయన స్వలాభం కోసమే బిజెపి పార్టీకి మద్దతు ప్రకటించారని, మేము ఆయనకు నిలదీసిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేదని దాంతో జిల్లాలో 25శాతం ఎంఆర్పిఎస్ శ్రేణులు, మహాజన సోషలిస్ట్ పార్టీ 90శాతం నాయకులు మందకృష్ణ నుండి బయటకు వచ్చేసినట్లు డల్లా సురేష్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణకై గత 30 సంవత్సరాల నుండి ఉద్యమిస్తున్న నాయకులకు ఎలాంటి ప్రయోజనాలు లేకున్న కూడా మందకృష్ణ మాదిగ మాటపై నిలబడి ఆయన వెన్నంటి ఉన్నామని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీపై దుమ్మెత్తి పోస్తున్న మందకృష్ణ మాదిగ బిజెపి పార్టీ మాదిగలకు ఏం న్యాయం చేసిందో చెప్పాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఎస్సీ కాదని విమర్శిస్తున్న మందకృష్ణ మాదిగ ఇన్నాళ్లు ఎందుకు విమర్శించలేదని నాయకు లంటున్నారు. అలాగే కడియం కూతురుని చులకనగా మాట్లాడటం ఆయన స్థాయికి తగదని ఎమ్మార్పీఎస్ నాయకులు విమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ సామాజిక వర్గానికి పలు హెూదాలలో అవకాశం కల్పించిన అయినా కూడా కాంగ్రెస్ పార్టీని మందకృష్ణ మాదిగ విమర్శించడం సరికాదన్నారు. మాదిగ నాయకుల అభివృద్ధి కోసం మందకృష్ణ మాదిగ ఏనాడు కృషి చేయలేదని ఎలాంటి రాజకీయ అవకాశాలు కల్పించలేదని వాపోయారు. రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ రాజ్యాంగం మారుస్తామని రిజర్వేషన్ తొలగిస్తామని అంటున్న బిజెపి నాయకులకు ఆయన మద్దతు ఇవ్వడం మాకు నచ్చలేదని అందుకే ఆయననుండి బయటకు వచ్చినట్లు పలువురు ఎంఆర్పిఎస్ నాయకులు తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో మందకృష్ణ మాదిగను విభేదించి ఎమ్మార్పీఎస్ రెండుగా చీలిపోయింది. దాంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మాటకు కాదని కాంగ్రెస్ పార్టీకి ఎమ్మార్పీఎస్ నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

బాజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
- ఎన్నికల ప్రచారంలో బాజిరెడ్డి



మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

. ఒకవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, మరోవైపు కేంద్రంలో బీజేపీ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే ప్రజల పక్షాన గొంతుకై ప్రశ్నించే బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజారిటీతో గెలుపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి గెలిపించాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ అసత్య ప్రచారాలతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఆరు గ్యారెంటీలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఇప్పటివరకు అట్టి గ్యారెంటీలను అమలుపరిచిన దాఖలాలు లేవని ఎద్దేవాచేశారు. ఇంకోవైపు బీజేపీ సైతం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఎంపీ అర్వింద్ జిల్లా ప్రజలకు చేసిన ఏ ఒక్క పనినైనా చూపాలని ప్రశ్నించారు. జిల్లాలో పసుపు బోర్డు ఎక్కడ నిర్మించారో చూపాలన్నారు. అబద్ధం, అసత్య ప్రచారాలతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణా రాష్ట్ర ప్రజలను పీడిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తంచేశారు

హామీలు తుంగలో తొక్కి ఓట్లు అగడడం సిగ్గుచేటు

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇప్పుడు లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందుకు వచ్చి ఓట్లను అడగడం సిగ్గుచేటని ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి లోకసభ ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నలను సంధించారు. రాష్ట్ర ప్రజలు అన్ని గ్రహిస్తున్నారని ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు. రుణమాఫీ అమలు విషయంలో అధికార పార్టీ రైతులను మోసం చేసిందని గుర్తుచేశారు. బీజేపీ పార్టీ తరుపున మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన ఏలేటి అన్నపూర్ణమ్మ ప్రస్తుతం జరుగుతున్న ఈ లోకసభ ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రచారానికి ఎందుకు రావడం లేదో నియోజకవర్గ ప్రజలు ఆలోచనలు చేయాలని కోరారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, ఎంపీపీ సామ పద్మ, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ, పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, బద్దం నర్సారెడ్డి, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, జోగు నర్సయ్య, ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, జోషి వెంకట్ రాజ్, మోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు ఆకుల రాజారెడ్డి, మారెల్లి విష్ణు, మట్ట సందీప్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, బ్రమ్మదండి లింగం, కట్ట మహేష్, ఉమ శంకర్, శ్రీనివాస్ గౌడ్, టి.సాయన్న, గద్దల సాయిలు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మతోన్మాద మోడీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని సిపిఐఎంఎల్ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు అన్నారు. మతోన్మాద ఫాసిస్టు బిజెపి మోడీ పరిపాలనలో నిరుద్యోగం, ఆకలి, అసమానతలు, అధిక ధరలు, మహిళలపై అత్యాచారాలు, కవులు, కళాకారుల, మేధావుల పై దాడులు తీవ్రమైనాయని తెలిపారు. మండలకేంద్రంలోని బస్టాండ్ కూడలి, అర్గుల్, తొర్లికొండలో ఉపాధి కూలీల వద్ద ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా దాసు మాట్లాడుతూ బీజేపీ మోడీ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని హామీ ఇచ్చి రైతు వ్యవసాయ వ్యతిరేక విధానాలు అవలంభించారని అన్నారు. ఉపాధి భద్రత, ప్రతి యాడాది రెండు కోట్ల కొలువులు హామీ నీళ్ల మూటగా మార్చారని ఆయన తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని, కనీస వేతనాల చట్టాలు అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ సొమ్మును కాజేసిన విజయ్ మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారికి శిక్షించకుండా అవినీతిపరులకు అండగా నిలిచిందని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బిజెపి నాయకులు వ్యాఖ్యానించడం దుర్మార్గమని, మతవైషామ్యాలు పెంచి ఓట్లు కొల్లగొట్టే కుట్ర బీజేపీ చేస్తుందని వారన్నారు. అంబానీ ఆదాని లాంటి పెట్టుబడిదారులకు 17 లక్షల కోట్లు మొండి బకాయిల పేరుతో రద్దుచేసి, ప్రజలపై పన్నుల భారం మోపిందని ఆయన అన్నారు. బిజెపి నియంతృత్వ పాసిస్టు విధానాల్ని కట్టడి చేసేందుకు ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమం లో సూర్య శివాజీ, ప్రిన్స్, మహమ్మద్ గంగాధర్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలను ఎంచుకోవాలి

- తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరి



బహుమతులు అందజేస్తున్న అతిథులు

నవతెలంగాణ-బోధన్

నేటి విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని సమాజంలో ఎదగాలని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరి అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని రవి గార్డెన్‌లో నిర్వహించిన ఉషోదయ విద్యాసంస్థల వార్షికోత్సవం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు జీవితంలో గొప్ప విజయం సాధించాలంటే గొప్ప గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. అందుకై మంచి ప్రణాళిక ఏర్పరచుకోవాలని, క్రమశిక్షణ కలిగి ఉండాలని, మంచి నడవడిక అవసరమని అన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి దేశం గర్వించదగ్గ స్థాయికి ఎదిగిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితమే మనకు ఆదర్శమని ఆయన అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలను అహుతులను అలరించాయి. కార్యక్రమంలో ఉషోదయ విద్యాసంస్థల అధినేత సూర్య ప్రకాష్, డైరెక్టర్ దుష్యంత్, రమణి, సునీత, ప్రిన్సిపల్ గంగాధర్, హరికృష్ణ, ఆనంద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు, రైతులు

కేసీఆర్‌ను వదులుకొని బాధపడుతున్నారు


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రజలు, రైతులు కేసీఆర్‌ను వదులుకొని బాధపడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చౌట్ పల్లిలో ఉపాధి హామీ పని ప్రదేశంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజరెడ్డి రెడ్డి గోవర్ధన్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజరెడ్డి రెడ్డి గోవర్ధన్ కు ఇక్కడి ప్రజల కష్టసుఖాలు తెలుసన్నారు. అనుభవం ఉన్న నాయకుడు, ప్రజల మధ్య ఉండే నేత ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. పార్లమెంట్ ఎలక్షన్ లు ఉన్నప్పుడే ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా అమలు చేయడం లేదన్నారు. ఒకవేళ ఈ ఎన్నికల్లో ఓట్లు వేశాక హామీలు అమలు చేస్తారనే గ్యారంటీ లేదని, ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలో ఒకటి రెండు మినహా వేటిని అమలు చేయడం లేదన్నారు. ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకీ బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలంటే ప్రశ్నించే కేసీఆర్ సైనికుడు బాజిరెడ్డి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కొంత ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ మారు శంకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమయానికి యూనిఫాం అందించాలి


సమావేశంలో మాట్లాడుతన్న డీపీఎం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అమ్మ ఆదర్శ కమిటిలో మహిళ సంఘాలతో పనులు చేయించాలని, పాఠశాల విద్యార్థులకు యూనిఫాం ను సమయాను సారం అందజేసే విధంగా చూడాలని ఎపిడి రవీందర్ అన్నారు. బుధవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో యూనిఫాం తయారు చేసే వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం ఇందల్ వాయి మండలంలో 3399 మంది పిల్లలు ఉన్నారని దీనిలో బాయ్, గర్ల్‌కి కుట్టడానికి ఒక జతకు 50 రూపాయలు అందజేస్తామని తెలిపారు. ఎవరికైనా కట్టింగ్ చేసి ఇవ్వడానికి నిజామాబాద్ దేవేందర్ వస్తారని, ఇది మంచి అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కట్టింగ్ వచ్చిన వారు కట్టింగ్ చేసి ఇవ్వాలని వివరించారు. డ్రెస్ తయారు చేసే వారు ఒకేదగ్గరకు చేరి సెంటర్‌లోనే అందురు కలిసి తయారు చేసే విధంగా చుసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలో కూడా పనులను అప్పగించి చేయించే విధంగా చొరవ చూపాలని కోరారు. వీఓఏలు లోకస్ ఆప్ ద్వారా నమోదు చేస్తున్న సంఘం సభ్యుల వివరాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఎం సాయిలు, ఇందల్ వాయి మండల ఎపిఎం సువర్ణ, సిసి ఉదయ్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ర్యాలీతో రోడ్‌షో

నవతెలంగాణ-మోపాల్

ఆర్మూర్‌లో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో ఉండడంతో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పగంగారెడ్డి ఆధ్వర్యంలో మంచిప్ప, బైరాపూర్, అమ్రాబాద్, కాల్పోల్ గ్రామాలకు సంబంధించిన సుమారు 1000 బైకులతో ర్యాలీగా రేవంత్ రెడ్డి రోడ్ షో కార్యక్రమానికి వెళ్లారు. కార్యక్రమంలో బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మోహన్ కేతావత్, గ్రామ శాఖ, అధ్యక్షులు కార్యకర్తలు తరలివెళ్లారు.

బ్రాహ్మణపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ నాగిరెడ్డి చెరువులో జరుగుచున్న జాతీయ గ్రామీణ ఉపాధి పనులను చేయుచున్న గ్రామ ప్రజలకు కారు గుర్తుకు ఓటువేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. టీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లత దేవరాజు, ఎంపీటీసీ పోతే రాజు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బైరి లక్ష్మణ్, గ్రామ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దామల క్రాంతి, ఉపాధ్యక్షులు ఇమ్మానియెల్ దామర సత్యనారాయణ, పోతే సుమన్, వరుకుంట్ల గంగాధర్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారంలో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పోతంగల్‌లో ప్రచారం

నవతెలంగాణ -పొతంగల్

పోతంగల్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు వివిధ కాలనీలో బుధవారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తు కు ఓటు వేసి అనిల్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో విట్టల్, జుమ్మా ఖాన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాణిక్ అప్ప, గూడు, నబి, గంధపు ప్రకాష్, చొప శంకర్, వడ్ల సంజు, టెంట్ సాయిలు, పచ్ పాన్ సాయిలు, పాషా తదితరులు పాల్గొన్నారు.


గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

సీఎం రాకతో కాంగ్రెస్‌లో జోష్

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా దూకుడు పెంచింది. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ తో పార్టీ శ్రేణుల్లో నయా జోష్ పెరిగింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ జిల్లాలోని బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ కార్నర్ సమావేశంలో పాల్గొని వేల్పూర్ మండలం పడిగెల వద్ద టీ తాగి స్థానికులతో కలిసి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.. అక్కడినుండి పట్టణంలోని ఇదే అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లో సైతం రాహుల్ ఒక్కరే మాట్లాడారు. కాగా ఈ రెండు చోట్ల రాహుల్ హిందీలో ప్రసంగించగా ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి రాహుల్ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు. గత పార్లమెంట్ ఎన్నికలలో పసుపు రైతులను తప్పుడు వాగ్దానాలతో మోసం చేసిన ప్రధాని మోడీ బిజెపి నాయకులు మరోమారు పసుపు బోర్డు అంటూ ప్రకటనలు చేస్తున్నారని, ఎన్నికల వేల మళ్లీ మోసం చేసే కుట్ర చేస్తున్నారని విజయభేరి బస్సు యాత్రలో భాగంగా మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్...

జిల్లా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి టీ జీవన్ రెడ్డి ప్రచారంలో నామినేషన్ ముందు రోజే జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ సక్సెస్ కావడం, ఆరు గ్యారంటీల అమలు అభివృద్ధి నినాదాలతో ముందుకు దూసుకెళ్తున్నారు. వీటితో పాటు నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని సీఎం హామీ కలిసి వస్తుందని భావిస్తున్నారు.

అంతా కలిసికట్టుగా ముందుకు...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాగైనా సీటు గెలవాలని ఆదేశాలు ఇవ్వడంతో పార్లమెంట్ పరిధిలోని నేతలంతా కలిసికట్టుగా పనిచేస్తున్నారు. పార్లమెంట్ ఇంచార్జ్, మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మానాల మోహన్ రెడ్డి, తాహెర్ బిన్, ఈరవత్రి అనిల్, అన్వేష్ రెడ్డి, బాల్కొండ ఆర్మూర్ నియోజకవర్గాల ఇన్చార్జిలు ముత్యాల సునీల్ రెడ్డి, వినయ్ రెడ్డి, ఇతర నేతలు ప్రచారాల్లో పాల్గొంటున్నారు.. కింది స్థాయి నుంచి కేడర్ పనిచేసేలా చూడడంతో పాటు మహిళలు, బీడీ కార్మికులు, గల్ఫ్ కార్మికుల కుటుంబాలు రైతుల మద్దతును కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలో ఉండడంతో తనకు కలిసి వస్తుందని ప్రభుత్వ పథకాలు కూడా అమలు కావడంతో ఓటర్ల మద్దతు ఉంటుందని భావిస్తూ ప్రచారం సాగిస్తున్నారు.


ఆర్మూర్: పట్టణంలో సీఎం కార్నర్ మీటింగ్‌కు హాజరైన జనం

ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు...



కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే దేశంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తాం. మోసపూరిత హామీలను గుప్పిస్తున్న బిజెపి, బీఆర్ఎస్ పార్టీల మాయ మాటలు నమ్మవద్దు. బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల్లో నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజలను నిండా ముంచింది.

టి. జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి, నిజామాబాద్..

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన తహసీల్దార్



నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ నియోజకవర్గంలోని ఎన్నికల సిబ్బంది జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నిక కోసం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. మద్నూర్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించే ఎండి ముజీబ్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సిబ్బందికి తహసీల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

షబ్బీర్ అలీని కలిసిన యాదవులు


షబ్బీర్ అలీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సంఘం నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ సలహాదారుడైన మహమ్మద్ షబ్బీర్ అలీను బుధవారం యాదవ సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి అయిన సురేష్ షెట్కర్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో యాదవ కులస్తుల పలు సమస్యలపై ప్రభుత్వ సలహాదారుడైన మహమ్మద్ షబ్బీర్ అలీతో చర్చించారు. ప్రభుత్వం తరపున యాదవ సామాజిక వర్గానికి విద్యా, ఉపాధి కల్పించే విధంగా సహాయ సహకారాలు అందించాలని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. యాదవ సామాజిక వర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. దీనికి ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ ఆలీ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కుంభాల లక్ష్మణ్ యాదవ్, కుంభాల రాజయ్య, యాదవ్ కన్నెబోయిన వెంకట యాదవ్, కన్నబోయిన మురళి యాదవ్, లింగం యాదవ్, కుంభాల రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అశోక్ పటేల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నేడు ఉదయం 11గంటలకు నిర్వహించడం జరుగుతున్నట్టు ఈ సమావేశానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఇంచార్జ్ ఎంపీడీవో గోపాలకృష్ణ ప్రకటన ద్వారా తెలిపారు. మండలంలోని ఆయా శాఖ అధికారులు తమ శాఖపరమైన పూర్తి నివేదికలతో సరైన సమయానికి హాజరుకావాలని ఎంపీటీసీలు, మండల, డివిజన్ స్థాయి అధికారులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని నల్లమడుగు లింగంపల్లి ముస్తాపూర్ నాగారం బలాపూర్ లింగంపేట్ మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు బుర్ర నారా గౌడ్ మాట్లాడుతూ ఇంటింటా ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీల అమలును ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు మంజరి ఎల్లమ్మయ్య, దురిశెట్టి అశోక్, డాక్టర్ విట్టల్, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకుల

పోలింగ్ స్టేషన్‌లలో సమస్యలు ఉండొద్దు

- ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలో ఉన్న పోలింగ్ స్టేషన్లలో సమస్యలు లేకుండా తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శులకు, బిఎల్‌వోలకు సూచించారు. బుధవారం మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు ఉండే విధంగా చూడాలని పోలింగ్ సమయంలో ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. ఓటర్ స్లిప్పుల పంపిణీలో భాగంగా పంపిణీ చేస్తున్న బిఎల్ఓలకు ఎన్నికల అధికారుల నుంచి వచ్చిన వాటర్ బాటిళ్లు, ఎండ దెబ్బ తగలకుండా స్కార్, క్యాప్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, బిఎల్‌వోలు తదితరులు ఉన్నారు.

విద్యార్థికి సన్మానం


విద్యార్థిని సన్మానించిన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపెట్

ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 9.7 గ్రేడ్ పాయింట్లు సాధించిన మహమ్మద్ నబీల్‌ను గోపాల్పేట్ కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షులు శేఖర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఇమామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్, గులాం హుస్సేన్, విక్రం, ఫారూఖ్ సాబ్, రాజు, అలిమ్, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయని
కాంగ్రెస్, బీజేపీలకు సురుకు పెడదాం

- ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి
  ఆశీర్వదించండి మీ తరపున పోరాటం చేస్తా
- ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-ఏర్గట్ల

హామీలు అమలు చేయని కాంగ్రెస్, బీజేపీలకు సురుకు పెడదామని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని స్థూపం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేవని, ప్రజలు వారికి ఓట్లు వేసి మోసపోయారని అన్నారు. రైతు బంధు రాలేదని, పెళ్లి చేసుకున్న ఆడపిల్లలకు తులం బంగారం రాలేదని, కొత్త పెన్షన్లు ప్రభుత్వం ఇవ్వలేదని, ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేవని, తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి హామీలు అమలయ్యే వరకు ప్రజల తరపున పోరాటం చేస్తానని అన్నారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... ఎంపీగా అరవింద్ గెలిచి ఐదు సంవత్సరాలు అయిన పసుపు బోర్డు తేలేదని, ఏర్గట్ల వైపు కన్నెత్తి చూడలేదని, కోటి రూపాయల పని కూడా ఏర్గట్లకు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి జగిత్యాల్ నుండి వచ్చి మీ సమస్యలు వినలేడని, బాజిరెడ్డిని గెలిపిస్తే ఇద్దరం కలిసి ప్రజల తరపున కొట్లాడుతామని అన్నారు. గెలవగానే ఆరు గ్యారంటీల మీద సంతకం పెడతామని,100 రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని,అది చేయకపోగా... మళ్ళీ ఆగస్టు 15 లోగా రైతురుణమాఫీ అమలు చేస్తా అని దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి మరి అబద్దాలు ఆడుతున్నాడని అన్నారు. ఆగస్టు 15 వరకు ఎంపీ, సర్పంచ్, ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు అయిపోతాయని, మళ్ళీ ఐదు సంవత్సరాల దాకా ఆయన ప్రజల మొఖం చూడడని, ప్రజలు మరొక సారి మోసపోయే ప్రమాదం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలైన రైతు రుణమాఫీ కాలే, రైతు బంధు సక్కగా పడలే, కొత్త పింఛన్లు రాలే, పెండ్లి ఆయిన ఆడపిల్లలకు తులం బంగారం రాలే, చదవుకునే ఆడ పిల్లలకు స్కూటీలు రాలే అని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయని బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు ఈ ఎన్నికల్లో సురుకు పెట్టాలని అన్నారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లోకి తెచ్చిన పనులను కాంగ్రెస్ పార్టీ వారు రద్దు చేయాలని చూస్తున్నారని, ప్రజల కోసం ఇచ్చిన ఆర్డర్ కాపీలను నకిలీవి అంటున్నారని, మరి ఆ ఆర్డర్ కాపీలను పట్టుకుని కలెక్టర్ దగ్గరకు పోదాం, నాతో పాటు నలుగురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రండి అవి నకిలీవైతే నేను నా ఎమ్మెల్యే పార్టీకి రాజీనామా చేస్తానని సవాల్ విసురుతున్నానన్నారు. ఈ నెల 13 జరిగే ఎంపీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని ప్రశాంత్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం,ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి,ఎంపిటీసీ జక్కని మధు సూదన్, ఏర్గట్ల పిఏసీఎస్ చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

భీంగల్ మండలం అంటేనే బీఆర్ఎస్‌కు భరోసా

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

మండలంలోని జాగిర్యాల్, బడా భీంగల్, చెంగల్ గ్రామాల్లో బుధవారం మున్నూరు కాపు సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు రెంజర్ల తాజా మాజీ సర్పంచ్ చిన్న రెడ్డి, వేల్పూర్ వైస్ ఎంపీపీ సురేష్, నాగపూర్ ఎంపిటిసి, ఆవల రమేష్, లక్ష్మి నరసయ్య, లింబాద్రి, ఎంపీటీసీ చిన్నోల్ల సుమలత రాజేశ్వర్ మాట్లాడారు. భీంగల్ మండల పరిధిలోని ఏ ఒక్క గ్రామానికి బిజెపి, కాంగ్రెస్ ఒక్క నాయకుడైన ఇన్ని రోజుల నుండి వచ్చి చూసిన పాపన పోలేదని అన్నారు. ఎలక్షన్లు రాగానే ఓట్ల కోసం గ్రామాలకు వస్తున్నారు. అరవింద్ ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఏం చేశారని మీకు ఓటేయాలని ప్రశ్నించాలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ ప్రజల సేవకులై నడిచారన్నారు. రైతులకు నాట్లు వేసే ముందే రైతుబంధు ఖాతాలలో జమ అయిపోయాయ న్నారు. కానీ ఇప్పుడు నాట్లు వేసి కోసే సమయా నికి కూడా బ్యాంకు ఖాతాలలో డబ్బులు పడలేదని మండిప ్డ్డారు. ప్రజల సమస్యలను పట్టించు కునే బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించుకుందామని రైతులు, యువతకు తెలిపారు.


సమ్మేళనంలో మాట్లాడుతున్న నాయకులు

ఘనంగా ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం

నవతెలంగాణ-లింగంపేట్

ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల రెడ్‌క్రాస్ అధ్యక్షులు బొల్లు శ్రీకాంత్ మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ సొసైటీ మానవతావాదాన్ని, మానవుల జీవితాలను, ఆరోగ్యాన్ని కాపాడడానికి అనునిత్యం శ్రమిస్తుందని ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలియన్ల మంది వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు అనేక రకాల సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలను ఆదుకోవడమే కాక రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, ఆపదలో ఉన్న వారికి చేయూతనిచ్చే వారందరి గౌరవార్థం ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపకుంటారని తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షులు సంగన్న గారి రవిగౌడ్, రెడ్‌క్రాస్ సభ్యులు నవీన్, శ్రావణ్‌గౌడ్, శ్యామ్, సాయిలు పాల్గొన్నారు.


లింగంపేట్‌లో..

నాగిరెడ్డిపేట్ : ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు సాయిలు ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై రాజు కేక్‌కట్ చేసి రెడ్‌క్రాస్ సొసైటీ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు సాయిలుతో పాటు రెడ్‌క్రాస్ సొసిటి సభ్యులు పాల్గొన్నారు.

మండలంలో కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ ఇస్తాం

- పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్

నవతెలంగాణ-గాంధారి

పార్లమెంట్ ఎన్నికల్లో గాంధారి మండలంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ ఇస్తామని మోహన్ నాయక్ అన్నారు. మండలంలోని గొల్లడి తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంజ మోతి రామ్ నాయక్, మంజ కర్తాల్ నాయక్, బస్సి సరిచంద్ నాయక్, బస్సి బర్యా నాయక్, బస్సి దశరథ్ నాయక్ తదితరులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీలా వచ్చేలాకృషి చేస్తామని అన్నారు.


కాంగ్రెస్‌లో పలువురు చేరిక